www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 24 డిసెంబర్ 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

మెటీరియల్ అందిస్తున్న సోమిరెడ్డి తదితరులు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక ఎస్ఎస్‌వివి మున్సిపల్ హైస్కూల్లో టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను శనివారం ఉచితంగా పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు కొవ్వూరి గోపాల కృష్ణారెడ్డి తల్లిదండ్రులైన కొవ్వూరి సత్య నారాయణ రెడ్డి సుభద్రమ్మ దంపతుల జ్ఞాపకార్థం అందజేసిన 50 పుస్తకాలను టెన్త్ విద్యార్థులకు ఎంఇఒ సోమిరెడ్డి పంపిణీచేశారు.ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకుని అత్యధిక మార్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి.లత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మండుతున్న కూరగాయల ధరలు

విలవిల్లాడుతున్న సామాన్యులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రతి నిత్యం ఉపయోగించే కూరగాయల ధరలు మార్కెట్లో మండిపోతున్నాయి. రోజురోజుకు పెరుతుగుతున్న ధరలతో సామాన్యులు విలవిలలాడుతున్నారు.

మిచౌంగ్ తుపానుకు ముందు కిలో రూ.40 ఉన్న బీరకాయలు ధర అమాంతం పెరిగి కిలో రూ 120 లకు పెరిగింది. దీనితో పాటు బెండకాయలు కిలో రూ.80, వంకాయలు కిలో రూ.80, దొండకాయలు కిలో రూ.100కు చేరుకున్నాయి. దీంతో పాటు చిక్కుడుకాయలు రూ.60, బంగాళదుంపలు రూ.40, టమాటాలు రూ.40కు విక్రయిస్తున్నారు. ఇక ములక్కాడలు కొందామన్న దొరకడం లేదు. అవి కాడ ఒకటి రూ.20వరకు విక్రయిస్తున్నారు. అదేవిధంగా మామిడికాయలు, బీన్స్ ధరలు సామాన్యులకు అందుబాటులో లేకపోవడంతో పెరిగిన కూరగాయల ధరలతో సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు.

చుక్కల నంటిన ధరలకు కారణం మిచౌంగ్ తుపాను కారణంగా తెలుస్తోంది. తుపాను ప్రభావంతో బీరపాదులన్నీ నాశనమవడంతోపాటు, పలు కూరగాయల తోటలకు నష్టం వాటిల్లింది. దీంతో మార్కెట్లో కూరగాయలు కొనాలంటేనే సామాన్యులు భయపడాల్సిన పరిస్థితి నెలకొని ఉంది.

నిత్యావసర వస్తువులు ధరలు భారీగానే ఉన్నాయి. కంది పప్పు ధర కిలో రూ.180 నుంచి రూ.200 వరకు పలుకుతుండగా.. మినపప్పు, శనగపప్పు కిలో రూ. 120 వరకు ధర పలుకుతున్నాయి. ఇక జీలకర్ర కిలో రూ.800 వరకు ఉండగా వెల్లుల్లి కిలో రూ. 300 వరకు ధర ఉంది. సంక్రాంతి పండగ వచ్చే సమయంలో ధరలన్నీ ఆకాశాన్ని అంటడంతో సామాన్యులు బిక్కుబిక్కుమంటూ ఏం కొనే టట్టులేదు .ఏం తినేటట్టు లేదని నోళ్ల వెళ్లబెడుతున్నారు. సంక్రాంతికి ప్రభుత్వ చౌక ధరల దుకాణాల్లో నిత్యావసర వస్తువులు సబ్సిడీ ధరకు అందజేయాలని సామాన్యుల కోరుతున్నారు.

కూరగాయలు కొంటున్న వినియోగదారుడు

పెరుగుతున్న ధరలను అదుపు చేయాలి

రోజురోజుకూ పెరిగిపోతున్న కూరగాయలు, నిత్యావసర వస్తువులు ధరలను అదుపు చేయాలి. కోరుతున్నారు. అధిక ధరల వల్ల సామాన్యులు సరుకులు కొనాలంటేనే భయపడుతున్నారు. నిత్యావసర సరుకులు ధరలు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నా. ధరలను ప్రభుతం అదుపుచేసేందుకు చర్యలు తీసుకోలేకపోతే సామాన్యులు బతకడం మరింత కష్టమవుతుంది. **-కోలా నాగేశ్వరరావు**

సామాన్యుల కు తప్పని ఇక్కట్లు

పెరుగుతున్న ధరలతో సామాన్యులకు ఇక్కట్లు తప్పడం లేదు. కూరగాయల ధరలతో పాటు నిత్యావసర ధరలు కూడా సామాన్యులకు అందుబాటులో లేవు. వెల్లుల్లి కిలో.300 చేరడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ధరలను పెరుగుదలను అదుపు చేయాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తోంది. ఇ ప్పటికైనా ప్రభుత్వం ధరలను అదుపు చేయాలని విజ్ఞప్తి చేశారు

-గుబ్బల శ్రీనివాసరావు

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

నాలుగో రోజుకు సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె


నిరసన తెలుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సమగ్ర శిక్షా అభియాన్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ మరియు పార్ట్ టైమ్ స్కేల్ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన డిమాండ్ల ను వెంటనే పరిష్కారించాలని ఫ్యాప్టో జిల్లా చైర్మన్ నాగి రెడ్డి శివ ప్రసాద్ డిమాండ్ చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ కళాశాల లోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు నిరవధిక సమ్మెలో భాగంగా నాల్గవ రోజైన శనివారం సమ్మెకు శివ ప్రసాద్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ మరియు పార్ట్ టైమ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, వీరికి పిఆర్‌సి వర్తింప చేయాలని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనకు సిఐటియు జిల్లా కార్యదర్శి దుర్గా ప్రసాద్, మున్సిపల్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్, జనసేన పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పితాని బాలకృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘాలు నాయకులు జనిపల్లి సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామ కష్ణారావు, వజ్రపు బాబాయ్, పుల్లేపు త్రిమూర్తులు, కృష్ణమూర్తిలు, అధిక సంఖ్యలో సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐగా ఎంపికైన శ్రీలతకు సత్కారం

శ్రీలతను సత్కరిస్తున్న జెడ్‌పిటిసి సభ్యుడు సంపదరావు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎన్.కొత్తపల్లి సర్పంచ్ కుంచే చిట్టి కుమారి, చిన్ని కుమార్తె శ్రీలత గురువారం విడుదలైన ఎస్ఐ పరీక్ష ఫలితాల్లో ఎస్ఐ ఉద్యోగానికి అర్హత సాధించింది. శనివారం ఎన్.కొత్తపల్లి లో ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికైన శ్రీలతను, ఆమె తల్లిదండ్రులు చిట్టికుమారి చిన్నీ లను జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఎంపిటిసి సభ్యుల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు, సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, ఎంపిటిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు దళిత నాయకులు అభినందించారు. శ్రీలతను జెడ్‌పిటిసి సభ్యుడు సంపదరావు, నాయకులు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. అభినందించిన వారిలో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజు,సొసైటీ అధ్యక్షులు ఊటాల రామాంజనేయులు, నాయకులు కాట్రు కృష్ణ తదితరులు ఉన్నారు.

హాస్టల్లలో వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

హాస్టళ్లలో మెరుగైన మౌళిక వసతుల కల్పనకు పటిష్టమైన చర్యలు చేపట్టినపుడే విద్యార్థులు లక్ష్యాలను చేరుకుంటారని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ మరియు ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని వెనుకబడిన తరగతుల బాలుర హాస్టల్‌ను శనివారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ బందం ఆకస్మిక తనిఖీ చేసింది. ఛైర్మన్ (మేజిస్ట్రేట్) విద్యార్థినిల విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు ఉన్నాయా, వెంటిలేషన్ సౌకర్యం మెరుగ్గా ఉందా అనిపరిశీలించారు మెనూ ప్రకారం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగారు. వంటశాలలో అల్పాహార పదార్థాలను రుచి చూశారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. హాస్టల్ అధికారులు, సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉండాలన్నారు. విద్యార్థులకు సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఈ తనిఖీల్లో కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతున్న మేజిస్ట్రేట్

31న గ్రూప్ 1, 2 అవగాహన సదస్సు

ప్రజాశక్తి-అంబాజీపేట

అంబాజీపేట హైస్కూల్ నందు ఈనెల 24న జరగాల్సిన గ్రూప్ -1,గ్రూప్ -2 పరీక్షలకు సంబంధించి నమూనా పరీక్ష అవగాహన సదస్సు ఈనెల 31న జరుగుతుందని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు నందిక వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ అవగాహన సదస్సు నిర్వహిస్తుందన్నారు. ముఖ్య అతిథులుగా విజయవాడ డిసిపి మోకా సత్తిబాబు, ట్రస్ట్ ఛైర్మన్ మోకా రమాదేవిలు పాల్గొని స్టడీ మెటీరియల్ అందిస్తారన్నారు.

'గణితం'లో ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి-కాట్రేనికోన

చెయ్యేరు శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాల్లో డిప్లొమా మొదటి సంవత్సరం బిటెక్ సంవత్సరం విద్యార్థులకు గణితంలో ప్రతిభా పరీక్షా నిర్వహించారు. భారతీయ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ 136 వ జయంతిని పురస్కరించుకుని ఈ పరీక్ష నిర్వహించారు. కళాశాల్లో శనివారం జరిగినన అభినందన, బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్‌విఎస్. పరమేశ్వరావు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సాంకేతిక రంగంవేగంగా అభివృద్ధి చెందు తుందన్నారు. ప్రతి విద్యార్థికి ప్రాథమిక మౌలిక అంశము అయినా గణిత, భౌతిక, రసా యనిక శాస్త్రాలయందు ప్రావీణ్యం సాధించుట ద్వారా మరియు ఆధునిక టెక్నాలజీని ఆకళింపు చేసుకొనుట ద్వారా ఉజ్వల భవిత అందిపుచ్చుకోవాలన్నారు. ఈ గణిత పరీక్షలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డివిఎస్ఎస్.వర్మ, పాలకవర్గ సభ్యులు సందీప్ మరియు ప్రోగ్రాం కో-ఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

25న 'స్పందన' రద్దు

ప్రజాశక్తి-అమలాపురం

సోమవారం క్రిస్మస్ సెలవు దినం సందర్భంగా ఈనెల 25న సోమవారం నిర్వహిం చే జిల్లాస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, జగనన్నకు చెబు దాం కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు శనివారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అర్జీదారులు ఈ యొక్క విషయాన్ని గమనించి సహకరించాల్సిందిగా కలెక్టరేట్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

కార్టూ'నిజం'



12వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

అమలాపురంలో అంగన్‌వాడీల శిబిరంలో మాట్లాడుతున్న కె.కృష్ణవేణి

డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె శనివారం నాటికి 12వ రోజుకు చేరింది. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ అంగన్‌వాడీలు రిలే నిరాహార దీక్షలు, మానవహారాలు చేశారు. ప్రజాసంఘాల నాయకులు తదితరులు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం అంగన్‌వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడంలేదని సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ వెంకటేశ్వరరావు అన్నారు.నిరంతరం నిత్యావసర సరుకుల ధరలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్, ఆర్టీసీ, రైల్వే ధరలు పెరుగుతూ వేతనాలు మాత్రం పెరగలేదన్నారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదరి కె.కృష్ణవేణి మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉంద అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. సుప్రీంకోర్టు చెప్పిన విధంగా కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అమలాపురం స్థానిక సిడిపిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించిన నాయకులు వారికి సంఘీభావం తెలిపి ప్రసంగించారు. ఈ సమ్మె శిబిరంలో పి.అమూల్య, విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకప ,బేబీ గంగారత్నం, ఐసిడిఎస్ ప్రాజెక్టుకు పరిధిలోని అంగన్‌వాలు పాల్గొన్నారు.**మండపేట** తమ డిమాండ్ల సాధనే లక్ష్యంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మెలో భాగంగా శనివారం రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం దిగచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం మానవహారం చేశారు.కార్యక్రమంలో మండపేట ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ బేబీ, ఆదిలక్ష్మి, సిహెచ్ రాణి, మంగాదేవి, జానకి, అనంత, దేవకి, దుర్గా, వజ్రం, కుమారి, నాగలక్ష్మి, కమల, సత్యవేణి, పద్మ, నూకరత్నం తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెలో భాగంగా అంగన్‌వాడీ వర్కర్లు శనివారం విప్లవ గీతాలు ఆలపించి, నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, నాయకులు దుర్గ, రామచంద్రపురం, కె.స గంగవరం మండలం నుంచి 400 మంది అంగన్‌వాడీ వర్కర్లు సమ్మెలో పాల్గొన్నారు. **మామిడికుదురు** సమ్మెలో భాగంగా శనివారం 30 మంది అంగన్‌వాడ్లీ రిలే నిరాహార దీక్షలు చే పట్టారు. విప్లవ గీతాలు ఆలపించి, నినాదాలు చేశారు. జిల్లా అంగన్‌వాడీ అధ్యక్షురాలు బండి వెంకటలక్ష్మి అంగన్‌వాడీ సమ్మె శిబిరాన్ని సందర్శించారు. **ముమ్మిడివరం** ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం అవరణ లో జరుగుచున్న అంగన్‌వాడీ సమ్మెకు రిపబ్లికన్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ మరియు ప్రజా సంఘాలు, కార్మిక ఉద్యోగ సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా రిలే దీక్షలు చేపట్టిన అంగన్ వాడీలకు సిఐటియు నాయకుడు దుర్గా ప్రసాద్ సంఘీభావం తెలిపారు. అనంతరం రిపబ్లికన్ పార్టీ నాయకుడు డి.బి.లోక్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తమ పార్టీ తీర్మానించిందని గుర్తు చేశారు. అంగన్‌వాడీల దీక్షలకు రిటైర్డ్ ఉపాధ్యాయులు, మున్సిపల్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘాల నాయకులు జె.సత్య నారాయణ, పెట్టా శివప్రసాద్, నిమ్మకాయల వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు పాము బాలయ్యలు మద్దతు తెలిపారు. అంగన్‌వాడీలు ఎం.విజయలక్ష్మి, ఎస్.దుర్గ మహేశ్వరి, జి.మంగాయమ్మ, జి.అనంతలక్ష్మి, ఆర్. అనంతలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం (అల్లవరం)** అంగన్‌వాడీల టీచర్స్ సమ్మె చేస్తున్న కారణంగా అనేకమంది పిల్లలకు, గర్భిణీలకు పౌష్టికాహారం దూరమైన పరిస్థితి తలెత్తిందని, ప్రభుత్వం దృష్టిసారించి పరిస్థితిని చక్కదిద్దాలని తుమ్మలపల్లి సర్పంచ్ వడ్డి సుభాషిణి అన్నారు. అల్లవరం మండలం తుమ్మలపల్లి గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌లను శనివారం సర్పంచ్ సుభాషిణి సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు మీద దృష్టి సారించటం మాని అంగన్‌వాడీ టీచర్ల డిమాండ్లను ఆమోదించి వెంటనే అంగన్‌వాడీ సెంటర్ల తెరిపించాలని డిమాండ్ చేశారు.

అమలాపురంలోఅంగన్‌వాడీల శిబిరంలో మాట్లాడుతున్న కారెం వెంకటేశ్వరావు

రామచంద్రపురంలో అంగన్‌వాడీల రిలే దీక్షలు మద్దతు తెలుపుతున్న నేతలు

మామిడికుదురులో మాట్లాడుతున్న అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి

ముమ్మిడివరంలో అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతున్న పలువురు నేతలు

సదస్సులో పాల్గొన్న ఎంపిపి లక్ష్మణరావు తదితరులు

'ఆడుదాం ఆంధ్రా'ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ఆలమూరు

గ్రామస్థాయిలో ఈనెల 26 నుంచి 30 వరకు జరిగే ఆడుదాం ఆంధ్రా క్రీడలను జయప్రదం చేయాలని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, ఎఎంసి ఛైర్మన్ యనమదల నాగేశ్వరరావు, ఎంపిడిఒ కె.జాన్ లింకన్, ఉపాధి ఎపిడి సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఆడుదాం ఆంధ్రా పేరుతో క్రికెట్, టెన్నిస్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, ఇతర గేమ్స్‌కు సంబంధించి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఆధ్వర్యంలో ప్రతినిధుల సమక్షంలో కార్యదర్శులకు, వివిధ శాఖల సిబ్బందికి శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ 15 ఏళ్లకు పైబడిన వారందరినీ క్రీడల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా శారీరక, మానసిక ధృఢత్వం సాధిస్తారన్నారు. ఈ నెల 26 నుంచి జరిగే ఆటల పోటీల్లో గ్రామ స్థాయిలో ప్రతిభ కనబరిచి, నియోజకవర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఎఒ రామ స్వరూప్, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, హౌసింగ్ ఎఇ డి.శ్రీనివాస్, ఎపిఎం ధనరాజు, ఎపిఒ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లుఅందజేస్తున్న ఆదిత్య పాఠశాల విద్యార్థినులు

అంధుల పాఠశాలకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం స్థానిక ఆదిత్య స్కూల్ కామనగరువు టెన్త్ విద్యార్థిని విద్యార్థులు స్థానిక లూయా అంధుల పాఠశాలను సందర్శించి వారికి దుప్పట్లు, దిండ్లు, టవల్స్, పండ్లు శనివారం అందజేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇలాటి కార్యక్రమం విద్యార్థుల సమక్షం లో జరిపించడం వలన విద్యార్థులలో సామాజిక స్పృహ మానవత్వం సాటి వారికి సహాయం చేసే గుణాలను పెంపొందించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా లూయా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌కు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్‌ను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మెన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్.శశిరెడ్డి అభినందించారు.

సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదు

సిఐటియు జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్

కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేసిన మున్సిపల్ సిబ్బంది

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జెఎసి అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ పెడరేషన్ పిలుపు మేరకు డిసెంబర్26 నుంచి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించని పక్షంలో సమ్మెకు వెనుకాడేది లేదని పేర్కొన్నారు.తమ డిమాండ్ల తో కూడిన సమ్మె నోటీసు ను శనివారం కమిషనర్ మరియు ఛైర్మన్ లకు అందజేశారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ 5 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసిన కార్మికులను పర్మినెంట్ చేయాలని, సుప్రీమ్ కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి-సమాన వేతనం అమలు చేయాలని అంటూ నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి కాశి వాని తూము సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. సమస్యల పరిష్కారం కొరకు పోరాటం చేస్తున్న అంగన్ వాడీ వర్కర్లకు మరియు సమగ్ర సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులకు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు పాము బాలయ్యతో పాటు మున్సిపల్ కార్మికులు ఎం.శ్రీనివాసరావు, ఎస్.అజయ్ కుమార్, జి.రమేష్, కె.గోవిందు, కె.బాలయోగి, పి.సురేష్, జి.ప్రదీప్, కె.శివ, వి.వెంకన్న, నిమ్మకాయలు వెంకటేష్, ఎన్.అరుణ్ కుమార్‌జార్జి తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేస్తున్న మున్సిపల్ సిబ్బంది

వెంకన్న ఆలయానికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని శనివారం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి యాత్రికులు పోటెత్తారు. ఉత్తర ద్వారం నుంచి యాత్రికులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. లక్ష మంది పైనే యాత్రికులు ఆలయానికి తరలివచ్చారు. రాత్రి 10 గంటల వరకు యాత్రికుల రద్దీ కొనసాగింది. ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, సోము వీర్రాజు, శాసనమండలి డిప్యూటీ మాజీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ ముదునూరి సత్య నారాయణ రాజు, ధర్మకర్త మండలి సభ్యులు ఏర్పాట్లు పూర్తిచేసి పర్యవేక్షించారు.

స్వామి వారి దర్శనానికి వచ్చిన యాత్రికులు

నేరాలు ఘోరాలు

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-ముమ్మిడివరం

కుటుంబ కలహాలతో నేపథ్యంలో వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని అయినాపురం గ్రామంలో జరిగింది. దీనికి సంబంధించి ట్రైనీ డిఎస్‌పి విష్ణు స్వరూప తెలిపిన వివరాల ఇవి.. ప్రకారం గంధం రత్నం(30)కి వీర వెంకట సత్యనారాయణతో 11 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి పాప, బాబు ఉన్నారు. భర్త నిత్యం వేధింపులకు గురి చేస్తుండటం తో శనివారం ఉదయం రత్నం ఇంట్లో ఉరేసుకుని మతి చెంది ఉండటాన్ని గుర్తించారు. దీనిపై మతురాలి తమ్ముడు ఫిర్యాదు మేరకు ట్రైనీ డిఎస్‌పి పర్యవేక్షణలో ఎస్‌ఐ శివ ప్రసాద్ కేసు నమోదు చేశారు. మత దేహాన్ని శవ పంచనామా నిమిత్తం ముమ్మిడివరం సామాజిక ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పాము కాటుతో కౌలు రైతు మృతి

ప్రజాశక్తి-కాట్రేనికోన

రైతు దినోత్సవం రోజున పాము కాటుతో కౌలు రైతు మృతి చెందడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాట్రేనికోన మండల పరిధిలోని చెయ్యేరులో కౌలు రైతు మట్టపర్తి సత్యనారాయణ పాముకాటుతో మృతి చెందారు. ముమ్మిడివరం మండల పరిధిలోని మల్లాయిపాలెంకు చెందిన కౌలురైతు సత్యనారయణ వరి నారుమడి వేస్తుండగా పాము కాటువేసింది. అతనిని చికిత్స నిమిత్తం అమలాపురం ప్రభుత్వ ఆస్పత్రికి అక్కడినుంచి మెరుగైన చికిత్స నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు అతనిని పరీక్షంచిన వైద్యులు మృతి చెంది నట్లు నిర్ధారించారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యతి రెస్టారెంట్‌పై ఆకస్మిక దాడి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

స్థానిక రైల్వేస్టేషన్ ఎదురుగా గల యతి రెస్టారెంట్‌పై శనివారం విజిలెన్స్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, లీగల్ మెట్రాలజి అధికారులు, రెవెన్యూ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించిచారు. ఈ తనిఖీల్లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలకు సంబంధించి ఒక కేసు, అనుమతి లేని వెయిట్ (కాటా) మిషన్ ఉపయోగించడంపై ఒక కేసు, యతి రెస్టారెంట్‌కి బదులు సిరి ఫుడ్స్ పేరుతో సర్టిఫికేట్ కలిగి ఉన్నందుకు ఒక కేసు మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. రెస్టారెంట్ నుంచి చికెన్ ధమ్ బిర్యానీ మరియు మిర్చి పౌడర్ యొక్క నమూనాలను విశ్లేషణ కోసం నాచారంలోని ఫుడ్ లాబొరేటరీకి పంపారు.

లారీ దూసుకెళ్లి ఇద్దరు మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని జెడ్.రాగంపేట జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున లారీ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చిన్న కాలంలోకి దూసుకెళ్లిన ప్రమాదంలో లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయి ఇద్దరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం పెంటపాడు గ్రామానికి చెందిన లచ్చిరెడ్డి రాంబాబు(51), రేపల్లి గంగాధర్(37) చేపల లోడుతో విశాఖపట్నం వెళతుండగా జగ్గంపేట శివారు వచ్చేసరికి లారీ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కాలువలోకి దూసుకుపోయింది. దీంతో వెనకనున్న చేపల లోడు క్యాబెన్‌లోకూ దూసుకొచ్చింది. దీంతో వారిద్దరూ క్యాబెన్‌లో ఇరుక్కుని మృతి చెందారు. మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చోరీ సొత్తు స్వాధీనం నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - కడియం

మండలంలోని మురమండలో జరిగిన ట్రాక్టర్ చోరీ కేసులో నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి కొంతమేర చోరీ సొత్తును స్వాధీనపరచుకున్నట్లు కడియం ఎస్ఐ మహమ్మద్ హస్పక్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఎస్ఐ వివరాలను వెల్లడించారు. గత నెల 4న మురమండ గ్రామంలో గన్ని రామారావు తన కౌలు పొలం వద్ద ఉంచిన ట్రాక్టర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించిపోయారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దీనిపై నిఘా పెట్టగా ఈనెల 22న మురమండలో అనుమానస్పదంగా సంచరిస్తున్న పోతంశెట్టి విజయరెడ్డి, పోతంశెట్టి సూర్య భాస్కర్ రెడ్డి, పోతంశెట్టి సాయిరామరెడ్డి, పోసి శేఖర్ లను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా ట్రాక్టర్ను తామే దొంగిలించినట్లు నేరం ఒప్పుకున్నారని తెలిపారు. ఈ నేరంతోపాటు ఆగస్టు 31న కుతుకులూరు గ్రామానికి చెందిన మరొక ట్రాక్టర్ను, పెనుమత్ర మండలం జుట్టుగ గ్రామంలో ట్రక్కుతో ఉన్న మరో ట్రాక్టర్ను దొంగిలించినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే గత నెలలో లొల్ల, కేశవరం, చిన ద్వారపూడి గ్రామాల్లో గల పొలాల కల్లాల వద్ద ఉంచిన 50 ధాన్యం బస్తాలను దొంగిలించి వాటిని ఓ రైస్ మిల్లులో అమ్మినట్లు, అలాగే అదే నెలలో అనపర్తి మండలం అత్తమూరులో రోడ్డు ప్రక్కన ఉంచిన మూడు ట్రాక్టర్ ఐరన్ వీల్స్ ను దొంగిలించినట్లు , దొంగలించిన వీటిలో రెండు ట్రాక్టర్ ట్రక్కులను రూ.40 వేలు, రూ.46 వేలకు పాత ఇనుప సామాను వ్యాపారికి విక్రయించినట్లు నిందితులు తెలిపారని, వాటిలో రెండు ట్రాక్టర్లను, ఐరన్ వీల్స్ ను, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచుకుని నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిం చినట్లు తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా దర్యాప్తు చేసిన సిఐ తిలక్, ఎస్ఐ మహమ్మద్ హస్పక్, కడియం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

ఎస్ఇబి ధికారుల దాడులు

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలో పలుచోట్ల ఎస్ఇబి అధికారులు దాడులు నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఇబి సిఐ డి.సుధా తెలిపారు. శనివారం ఎస్ఇబి సిఐ తెలిపిన వివరాలు.. ప్రకారం మండలంలోని గోవవరం గ్రామంలో దాడులు నిర్వహించగా బొర్ర గోపాలకృష్ణ 12 మద్యం సీసాలు కలిగి ఉండడం చేత అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రాజంపాలెం గ్రామంలో దాడులు నిర్వహించగా వనమా బంగారు రాజు అను వ్యక్తి 6 లీటర్ల నాటుసార కలిగి ఉండడం చేత అరెస్టు చేసి ఇద్దరు వ్యక్తులను రిమాండ్‌కు తరలించినట్లు ఆమె తెలిపారు.

కుడి ఎడమైతే..కలిసిసొచ్చేనా...

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

'కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్ అన్నాడు ఓ సినీ కవి' అయితే ఇది వర్తమాన రాజకీయాలలో ఏ మాత్రం ఫలితాలను ఇస్తుందో వేచిచూడాల్సి వస్తుంది. కేవలం కొద్ది నెలల వ్యవధిలో సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అధికార వైసిపి, ప్రతిపక్ష తేదేపా అధినేతలు వ్యూహ, ప్రతి వ్యూహాలను మరింత ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలోనే అధికార పార్టీలో అధినేత ఇప్పటికే సీట్ల పంపిణీపై ఓ క్లారిటీ ఇచ్చేశారు. ఉమ్మడి జిల్లాలోని 19 అసెంబ్లీ స్థానాల్లో 8 నియోజక వర్గాల్లో సిట్టింగ్‌లకు స్థానచలనం తప్పదని తెలుస్తోంది. ఈ జాబితాలో మంత్రులు సైతం ఉండటం గమనార్హం. అయితే పి. గన్నవరం ఎంఎల్‌ఎ ఇప్పటికే తన అనుచరుల ద్వారా నిర సన గళం విన్పిస్తున్నారు. మిగిలిన వారి పరిస్థి తి నివురు గప్పిన నిప్పులా మారింది. ఆశా వహులు ఆశల పై సైతం నీళ్ళ చల్లటంతో రాజ కీయం మరింత వేడెక్కింది. అయితే సొంత నియోజక వర్గం లో పనిచేయని ఎంఎల్‌ఏలు మరో నియోజక వర్గంలో ఏ మేరకు ఓటర్లను ఓటర్లను ప్రసన్నం చేసు కుంటారో వేచిచూడాల్సి ఉంది. మరో వైపు తేదేపాలోనూ దాదాపుగా అన్ని నియోజక వర్గాల్లోనూ పోటీ నెలకొంది. అభ్యర్థుల ఎంపి కపై ఇప్పటికీ పూర్తి స్థాయిలో స్పష్టత రాలేదు. అయితే అధికార పార్టీలో గ్రూపులు, అధినేత నిర్ణయాలు తమకు సానుకూలంగా మారతా యనే ఆశాభావం వ్యక్తమవుతోంది. కుడి ఎడమైతే ఏమి జరుగుతుందో వేచి చూడాలి మరి.

అధికార పార్టీకి నిరసన సెగ

అధికార పార్టీకి నిరసన సెగ ఉధృతంగా మారింది. అంగన్‌వాడీలు, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె బాట పట్టిన విషయం విధితమే. సుమారు 11 రోజులుగా వివిధ రూపాలలో నిర్వహిస్తున్న ఆందోళనకు విశేష మద్దతు లభిస్తోంది. మరోవైపు ఆశాల 36 గంటల దీక్షలు, ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగుల నిరసనలు, మెడికల్ రిప్రజెంటేటివ్స్,మిడ్ డే మీల్స్ కార్మికుల ఆందోళనలు సైతం మిన్నం టాయి. జనవరి 5న చేపట్టబోయే ఛలో విజయవాడ కార్యక్రమానికి మిడ్‌డే మీల్స్ కార్మికులు సన్నద్ధం అవుతున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం

గోదారి గలగలలు

తీసుకొచ్చిన భూహక్కు చట్టం 27/2023కు వ్యతిరేకంగా న్యాయవాదలు ఆందోళన బాట పట్టారు. ఈ చట్టం ఫలితంగా రాబోయే రోజులలో ఎదురయ్యే ఇబ్బదులను ప్రజలకు వివరిస్తున్నారు. వరుస పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం చర్చలు జరిపి ఎక్కడి కక్కడ పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరించి పూర్తి భిన్నంగా వ్యవహరించడం నిరంకుశ వైఖరిని దర్పణం పడుతోంది. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను బద్ధలు కొట్టి ఇప్పటికే స్వాధీనం చేసుకున్న విషయం విధితమే. కేంద్రాల నిర్వహణ చేయలేక సచివాలయ సిబ్బంది చేతులె త్తేస్తున్నా జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు విజి ట్ల పేరుతో మరింత ఒత్తిడి చేస్తున్నా రు.పాలకుల బెదిరింపులకు ఏ మాత్రం తలొగ్గ కుండా అంగన్‌వాడీలు సమ్మెను కొనసాగిస్తు న్నారు. అదే స్ఫూర్తితో సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు ఉద్యోగులు జిల్లా విద్యాధికారి కార్యాల యాల ఎదుట ఆందోళనలు కొనసాగిస్తున్నారు.

యాత్రకు దక్కని ప్రజాదరణ

వైసిపి చేపట్టిన సామాజిక సాధికారత బస్సు యాత్రకు ఆశించిన స్థాయి లో ప్రజాదరణ దక్కటంలేదు. గడిచిన వారం లో మండపేట, దేవరపల్లిలో నిర్వహించిన సభలు వెలవెలబోవటం పరిస్థితిని దర్పణం పడుతుంది. గడిచిన నాలుగేళ్లలో ప్రజల సమస్యను పెడచెవిన పెట్టిన వైసిపి ప్రభుత్వ సంక్షేమం పేరుతో ప్రజలను మభ్యపెట్టేందుకు చేసిన ప్రయత్నాలు ఆశించిన స్థాయిలో ఫలితాలు రాబట్టలేదని ఆ పార్టీ నేతలకు సైతం స్పష్టం అవుతోంది. గతంలో ఇంటింటికీ పేరుతో చేపట్టిన యాత్రలోనే గమనించి నప్పటికీ తాజా యాత్రతో పూర్తి స్పష్టతకు వచ్చినట్లు తెలుస్తోంది. కేవలం ఒకరు ఇద్దరికి పదవులు కట్టబెట్టి సాధికారత పేరుతో ప్రచారం చేస్తే ప్రజలు కూడా నమ్మే పరిస్థితి లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలో చించుకుని ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో పరిస్థితి తలకిందులవటం తప్పదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

యానాం వార్తలు

గుట్టలుగా వదిలేసిన తుప్పలు

తొలగించారు..వదిలేశారు

ప్రజాశక్తి - యానాం

యానాం నల్లచెరువు తూము నుంచి భీమ్ నగర్ వరకు గల మంచి నీటి కాలువ వెంబడి గల తుప్పలను కొంతమేర పిడబ్ల్యూడి ఎన్ఎంఆర్‌లు తొలగించారు. అయితే తుప్పలు తొలగించి రోజులు గడుస్తున్నా నేటి వరకూ తీయకుండా గుట్టలు గుట్టలుగా అలా వదిలేశారు. దీంతో తొలగించిన తుప్పలు ఎండిపోయి చాలా వరకు ప్రక్కనే ఉన్న మంచినీటి కాలవలో పడిపోయాయి. తుప్పలతో మంచినీటిని అపరిశుభ్రం చేశారని అధికారులు నిర్వాకంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలా వదిలేసేదానికి తొలగించడం ఎందుకని స్థానికులు నిలదీస్తున్నారు. పిడబ్ల్యూడి అధికారులు పనులు పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో ఈ ఉదంతం అర్థం అవుతుందని పలువురు పేర్కొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక మెట్టకూరు రీజెన్సీ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు జీసస్ క్రీస్తు గురించి ప్రసంగించారు. విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం టివిఎస్-ఎస్‌వి.ప్రసాదరావు ఆధ్వర్యంలో ఎస్.భీమ్‌జ్యోతి, కె.శ్రీదేవి, బిందుమాధవి, బి.అశోక్ రెడ్డి, కె.క్రాంతికుమార్‌లు కేక్ కట్ చేసి విద్యార్థులకు అందించారు.

బైకుతో భావిని ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి - కాజులూరు

కాజులూరు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కాకినాడ నుంచి స్వస్థలానికి వస్తూ ద్విచక్రవాహనం నుంచి ప్రమాదవశాత్తు బావిలో పడ్డారు. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరిని స్థాని కులు ప్రాణాలతో కాపాడారు. ఈ సంఘటనకు సంబం ధించి వివరాలను ఎస్ఐ తులసిరామ్ వెల్లడించారు. కాజులూరు గ్రామానికి చెందిన కాకి వెంకటేశ్వ రరావు(37) ఇతని స్నేహితుడు జక్కిలంక శ్రీను ఇద్దరు కాకినాడ నుంచి ద్విచక్రవాహానంపై కాజులూరు వస్తుం డగా శనివారం తెల్లవారు జాము 4 గంటల ప్రాంతంలో గొల్లపాలెం శివాలయం సమీపంలో గల బావిని మోటార్ సైకిల్‌ను బలంగా ఢీకొట్టి ఇద్దరు ఎగిరిపడి బావిలో పడ్డారు. ఈ ప్రమాదంలో కాకి వెంకటేశ్వరరావు ఊపిరా డక మృతి చెందగా, మరొక వ్యక్తి జక్కిలంక శ్రీనును స్థాని కులు రక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వఆసుపత్రికి తరలించామని కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని రఘుదేవపురం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి గాయలపాల య్యాడు. ఆ ప్రమాదానికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన మనెల్లి వెంకటరత్నం రాజమహేంద్రవరం నుంచి ద్విచక్ర వాహనంపై పురుషోత్తపట్నం వెళ్తుండగా రఘుదేవపురంలో పెందుర్తి నాగరత్నం ఇంటి నుంచి ఒక వ్యక్తి సైకిల్‌పై రావడంతో ఇద్దరూ ఢీకొట్టుకున్నారు. ఈ ప్రమాదంలో వెంకటరత్నం తలకు తీవ్ర గాయాలు కావడంతో రఘుదేవపురంలో రమానర్సింగ్ హోమ్‌లో ప్ర థమ చికిత్స అనంతరం కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరంలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. సైక్లిస్టుకి చిన్న చిన్న గాయాలు కావడంతో రమానర్సింగ్ హోంలో చికిత్స పొందు తున్నాడు.

ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

ప్రజాశక్తి-అమలాపురం

కలెక్టరేట్ లోని స్పందన హాలులో జిల్లా వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ పాల్గొని వినియోగదారుల హక్కులు బాధ్యతలపై జిల్లాలోని విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించారు. సమావేశంలో తొలుత డ్రగ్ కంట్రోలర్, ఆహార భద్రత శాఖ,లీగల్ మెట్రోలజీ శాఖ సిబ్బంది స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రజలు ఉపయోగించే మందులు కొనుగోలు, తినుబండారాలు, డిజిటల్ లావాదేవీలు తదితర వాటి గురించి తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలను కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు ,ప్రజలకు వివరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... వస్తు సేవల వినియోగదారులకు వినియోగదారుల రక్షణ చట్టం ఒక కవచం లాంటిదని అన్నారు. వినియోగ దారులు వారికి సంబంధించిన హక్కులు తెలుసుకోవడం చాలా అవసరమన్నారు. ఈ చట్టం కింద పిర్యాదులు ఇవ్వాలంటే రూ.5 లక్షల వరకు ఎటువంటి ఫీజు అవసరం లేదన్నారు. విద్యార్థులు జాగో భారత్ జాగో వంటి కార్యక్రమాల ద్వారా వినియోగదారుల హక్కుల గురించి అవగాహన పెంపొందించుకోవచ్చున్నారు . ఈ కార్యక్రమం లో

అమలాపురంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జెసి

భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో కల్తీ ఆహార పదార్థాలను గుర్తించడం ,తూనికలు లో జరిగే మోసాలు తదితరాల గురించి అవగాహన పెంపొందించుకుని, వారి కాలనీల్లో ,గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యార్థుల కు సూచించారు. జిల్లాస్థాయిలో స్కూల్స్, కళాశాలల్లోని ద్యార్థులకు వినియోగదారుల హక్కుల పై అవగాహన మీద నిర్వహించిన వకృత్వం, క్విజ్ పోటీల్లో విజేతలకు జెసి నగదు బహుమతి ప్రదానం చేశారు.కార్యక్రమం లో జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ.పాపారావు, , తూనికలు కొలతల అధికారి రాజేష్, వివిధ వినియోగదారుల సంఘ ప్రతినిధులు, పౌర సరఫరాల డిప్యూటీ తహాశీల్దార్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

మండపేటలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

మండపేట మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్, డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ సంయుక్తంగా ఆధ్వర్యంలో వినియోగదారుడా మేలుకో అనే నినాదంతో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. టికెవి.శ్రీనివాసరావు మాట్లాడుతూ డిజిటల్ ఆన్లైన్ విధానంలో మోసాలను వినియోగదారుడు తనకున్న హక్కుల ద్వారా వస్తువు నాణ్యతను భద్రతను కాపాడుకోగలరని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా విద్యార్థులు ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మండల నూర్ బాషా సంఘం కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా (దూదేకుల) ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల నూర్ భాషా సంఘం నూతన కమిటీ నియమించారు. ఈ సందర్భంగా మండలంలోని అంగరలో జిల్లా అధ్యక్షులు షేక్ ఇబ్రహీం అధ్యక్షతన జరిగిన సమావేశంలో కపిలేశ్వరపురం మండల నూర్ భాషా సంఘం అధ్యక్షునిగా కుదాన్ సాహెబ్, ఉపాధ్యక్షునిగా రెహమాన్, కార్యదర్శిగా మస్తాన్ వల్లి, కోశాధికారిగా శిలార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే గౌరవ అధ్యక్షునిగా ఎల్‌వి.సుభాన్, సలహాదారులుగా షేక్ కరీం ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు ఇబ్రహీం తెలి పారు. కార్యక్రమంలో స్టేట్ నూర్ బాషా అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలో రెండు రోజులపాటు జరిగిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన శనివారంతో ముగిసింది. మొత్తం 88 పాఠశాలల నుండి 93 ప్రాజెక్టులు ప్రదర్శనకు వచ్చాయని డివైఇఒ శ్రీ పాద లక్ష్మి నరసింహ ఫణి తెలియజేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 22, 23 తేదీల్లో జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ విజయవంతంగా పూర్తి చేసామన్నారు. ఉత్తమమైన వాటిని 15 ఎంపిక చేశామని రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని ఆయన వివరించారు. కార్యక్రమంలో సైన్స్ అధికారి గిరజాల వెంకట సుబ్రహ్మణ్యం, ఎంఇఒ-2 నాగేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయులు అని శ్రీనివాస్ పాల్గొన్నారు ముగింపు కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని, మున్సిపల్ చైర్ పర్సన్ గాధంసెట్టి శ్రీదేవి, ఎంఇఒ ఎం.శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** అటల్ టింకరింగ్ ల్యాబ్ జాతీయ పోటీలు ఆన్ లైన్ లో నిర్వహించారు. 20వేలు మంది విద్యార్థులు హాజరై 12వేల

రామచంద్రపురం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు, విద్యార్థులు

ప్రాజెక్టులను ప్రదర్శించారు. జాతీయ స్థాయిలో జి.వేమవరం హైస్కూల్ విద్యార్థినిలు 57వ స్థానంసాధించగా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొదటి స్థానం సాధించారు. జిల్లాలో జరిగిన సైన్స్ ప్రదర్శనలో 3వ స్థానం సాధించిన విద్యార్థినులను డిఇఒ కమల కుమారి, రామచద్రపురం డివైఇఒ తదితరులు అభినందించారు. **అంబాజీపేట** వైజ్ఞానిక ప్రదర్శన"లో అంబాజీపేట మండలం తొండవరం హైస్కూల్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కందాల గణేష్ నరసింహారావు ఉపాధ్యాయ విభాగంలో ప్రదర్శించిన కార్బన్ డయాక్సైడ్ ఫిల్టర్ ప్రయోగానికి జిల్లాస్థాయి ఉత్తమ ప్రదర్శన(కన్సోలేషన్ బహుమతి) లభించింది. విద్యార్థి విభాగంలో తొండవరం హైస్కూల్ విద్యార్థిని ములపర్తి నమిత ప్రదర్శించిన 'పర్యావరణహిత పురుగుమందు తయారీ'కి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన (కన్సోలేషన్ బహుమతి) లభించింది.వీరిద్దరిని డిఇఒ ఎం.కమల కుమారి, జిల్లా సైన్స్ అధికారి గిరజాల వెంకట సుబ్రహ్మణ్యం, అంబాజీపేట ఎంపిపి దొమ్మేటి వేంకటేశ్వర రావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, అంబాజీపేట ఎంఇఒ-1 కాండ్రేగుల వెంకటేశ్వరరావు, తదితరులు అభినందించారు.

ప్రశంసాపత్రంతో తొండవరం హైస్కూల్ విద్యార్థిని నమిత

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

మాజీ ప్రధాని మంత్రి ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ జయంతిని పురస్కరించుకుని జిల్లాలో జాతీయ రైతు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

మండపేట స్థానిక సంగమేశ్వర కాలనీలో ఎంపిపి పాఠశాల్లో జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు, ఉపాధ్యాయులు రైతుల వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం కాలనీకి చెందిన రైతును శాలువాతో సత్కరించడం జరిగింది.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యాంబ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **మామిడికుదురు** అన్నదాత సుభిక్షంగా ఉంటేనే దేశం సౌభాగ్యంగా ఉంటుందని.. అలాంటి వ్యవసాయ రంగంపై నేటి యువతరం అవగాహన ఉండాలని దీప్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డివివి.సత్యనారాయణ అన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ

మండపేట ప్రభుత్వ పాఠశాల్లో రైతు దినోత్సవం

జగ్గన్నతోట వద్ద రైతులను సత్కరిస్తున్న టిడిపి నాయకులు

సేవా పథకంలో భాగంగాకళాశాల్లో మామిడికుదురుకు చెందిన ఆదర్శ రైతు నైనాల వీర బ్రహ్మాజీని సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి మోకా రంగారావు మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు వాసంశెట్టి నాగరాజు, అడబాల ఈశ్వరరావు, పొన్నమండ సుబ్బారావు, వీరా కొండలరావు, కడలి మురళిశ్రీనివాస్, డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు **అంబాజీపేట** ఇరుసుమండ శివారు జగ్గన్నతోటలో టిడిపి శ్రేణులు రైతు దినోత్సవం ఎ నిర్వహించారు. టిడిపి సీనియర్ ఎస్‌సి నాయకులు చిన్నం బాలవిజయారావు ఆధ్వర్యంలో రైతులకు శాలువా కప్పి సత్కరించి రూ.2 వేలు విలువైన దుప్పట్లు అందజేశారు. టిడిపి నాయకులు వక్కలంక బుల్లియ్య , బాల విజయరావు, రాష్ట్ర ఎంబిసి సభ్యులు యడ్లపల్లి తుక్కియ్య, మోకా శ్రీను, కాసా నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా 'గెడ్డం'

ప్రజాశక్తి-మామిడికుదురు

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా అప్పనపల్లికి చెందిన గెడ్డం వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు అధిష్టానం నుంచి శుక్రవారం నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతు తన నియామకానికి కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఎపి కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్‌లకు కతజ్ఞతలు తెలిపారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి సమ ర్థవంతంగా పని చేస్తానని అన్నారు. అప్పనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా, మండల సెక్రెటరీగా, మండల శాఖ అధ్యక్షునిగా పదవులు చేపట్టి పార్టీకి కోసం పనిచేశామన్నారు.

నియామక పత్రం అందుకుంటున్న వెంకటేశ్వరరావు

పాఠశాలల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

జిల్లాలో పాఠశాలల్లో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యార్థులు వేషధారణలు ఆకట్టుకున్నాయి.

ప్రజాశక్తి-యంత్రాంగం

మామిడికుదురు దీప్తి పాఠశాల్లో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శాంటాక్లాస్ మరియు ఏంజెల్ దుస్తులను ధరించి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం విద్యాసంస్థల కరస్పాండెంట్ డివివి.సత్యనారాయణ కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం యక్కలదేవర నాగన్నబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **మండపేట** తాపేశ్వరం శ్రీ చైతన్య పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. విద్యార్థులు క్రీస్తు జననానికి సంబంధించిన వేషధారణ లో ఆకట్టుకున్నారు. నాటికలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆటల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రీజనల్ ఇంఛార్జి నరేష్, వైస్ ప్రిన్సిపల్ రాము, డీన్ అరుణ్, సి ఇంఛార్జ్ సతీష్, ప్రైమరీ ఇంచార్జ్ ఉమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్థానిక విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. స్కూల్ కరెస్పాండెంట్స్ జువ్వల వీర్రాజు, కవల దుర్గాప్రసాద్‌లు క్రిస్మస్ వేడుకలు జరుపుకునే ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం పలు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. **ఆలమూరు** సిద్ధార్థ స్కూల్ నందు శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు డైరెక్టర్ కె.ముల్లారావు అధ్యక్షతన ఘనంగా నిర్వ హించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా వేసిన విభిన్న వేషధారణలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ ఎంఆర్.ప్రమోద్ లాల్, టికె.సింధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మామిడికుదురు దీప్తి పాఠశాల్లో క్రిస్మస్ వేడుకలు

PUBLIC NOTICE

Known to all that applicant Kommu Raj Kumar, S/o. Kommu Joseph and Co-Applicant Kommu Abigail, W/o Kommu Raj Kumar have been sanctioned a Housing Loan by Repco Home Finance Ltd., for Purchase of House.

SCHEDULE : Formerly within the limits of East Godavari District, Presently within the limits of Kakinada District, Kakinada Rural Mandal, SRO-Kakinada, Turangi Village and Gram Panchayat, Old S.No.93/1, R.S.No.109/1 in an extent of Ac.0.93 3/4 cents of landed property is divided into fragmented site plot holdings, Plot No.9 in an extent of 283.55 Sq.yards = 237.08 Sq.mts., of site and RCC Roof Slab-bed Building therein bearing D.No.8-195, is bounded by the following boundaries and measurements as under:-

Boundaries: East: Ft.44.0 = 13.41 mts. Sites of Jatla Paparao, **West :** Ft.44.0 = 13.41 mts. Ft.20 Wide Road, **North:** Ft.58.0 = 17.67 mts. Ft.40 Wide Road, **South:** Ft.58.0 = 17.67 mts. Site in Plot No.10 sold by Dwarampudi Satyanarayana Reddy to others.

Within the above boundaries extent of 283.55 Sq.yards = 237.08 Sq.mts., of site and RCC Roof Slab-bed Building therein, with all common ways, water ways and with all easement rights attached thereto is in favor of Adapa Viswanath, duly rep. By his GPA holder , Adapa Vara Lakshmi proposed to sell the same to Kommu Raj Kumar and the same to mortgaged by Kommu Raj Kumar in favour of Repco Home Finance ltd., Kakinada Branch to avail Housing loan for Purchase of House of Rs.49,99,000/- anybody having interest or claims over the property shall intimate to us with in 7 days from the date of this publication inwriting.

**Bhamidipati Venkata Rama Sarma, Advocate
Office : D No.25-4-50/1, Kommireddy Street,
Beside Temple Street, Kakinada - 533001.**

YELESWARAM NAGAR PANCHAYAT

e-Procurement Notice

Online tenders are invited for ROC No. 154/2020/E1, Dt 23-12-2023 UPHC-1 works, Estimate amount of Rs. 16.45 Lakhs. Last date of receipt of tenders on or before Dt: 02-01-2024 up to 5.30 P.M. Further details can be seen at www.tender.apeprocurement.gov.in

Contact Number: 96520 65430, 96520 65431

Sd/- **COMMISSIONER**
YELESWARAM NAGAR PANCHAYAT

మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: కాకినాడ

I.A.No.792/2022 in I.A.No.793/2022
O.S.No.201/2022

బిట్వీన్:
1) వాస్క రామారావు ప్రభాతం
2) వాస్క మాణిక్య కుమారి
...వాది /పిటీషనర్సు
మరియు
కారంచేటి శ్రీరామచంద్రమూర్తి & అదర్స్
...ప్రతివాదులు /రెస్పాండెంట్సు

టు: కారంచేటి విశ్వర్కచైనులు
తండ్రి: శ్రీరామచంద్రమూర్తి, డో.నెం. 3-142/13, మాధవపట్నం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది/రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పిటీషనర్సు మీ తాలూకు దావా ఆస్థిని ఇతరులకు అమ్మకూడదు అని కోరుచూ I.A. No. 792/2022 ను మరియు మీలో 1వ ప్రతివాది, 2వ ప్రతివాది/రెస్పాండెంటు పేరున వ్రాసిన దస్తావేజు నెంబరు 2153/2022 ను పూర్తిగా రద్దుచేయమని మరియు I.A. No. 793/2022 పిటిషన్ ద్వారా ఇతర న్యాయబద్ధమైన ఇతర క్రెడిటర్స్ తరుపు రిప్రజెంట్‌గా పిటీషనరు గారిని అనుమతించమని పిటీషన్లు దాఖలు చేసియున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీహాజరు నిమిత్తం **ది.29-12-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజు ఉదయం గం॥10:30 ని॥లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

**వేమన అశోక్‌కుమార్
నక్కా శ్రీనివాస్,** అడ్వకేట్స్,
కాకినాడ. సెల్: 95537 27777